తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
సోమవారం, ఫిబ్రవరి 16, 2026 | సంపుటి-2 సంచిక-58 పేజీలు-10
The Largest Readers Local Digital Daily

## ఇటు విహారం.. అటు విజ్ఞానం




విద్యా బోధన కంటే విదార్థులకు ప్రత్యక్ష అనుభవం ద్వారా మరింత ఎక్కువ నేర్పించే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం పీఎం శ్రీ పథకం అమలు చేస్తోంది. మెదక్ జిల్లా లో 31స్కూళ్ళు, సిద్దిపేట 31 స్కూళ్ళు, సంగారెడ్డి జిల్లాలో 33 స్కూళ్లు, ఒక విద్యార్థికి రూ.500 కేంద్ర ప్రభుత్వం కేటాయించింది.
(పటాన్ చెరు, సిరి న్యూస్)

8




# జన జాతర

## ఏడుపాయల కు పోటేత్తిన భక్తులు

- జాతరను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్
- ప్రభుత్వం తరపన అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పణ
- చలి గంగస్నానాలు.. శివసత్తుల సిగాలు
- జన సంద్రంగా మంజీరా తీరం
- దుర్గమ్మ తల్లిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు
- గట్టి బందోబస్తూ ఏర్పాటుచేసిన పోలీస్ శాఖ



3,4



మెదక్ ప్రతినిధి / పాపన్నపేట: ఫిబ్రవరి 15 (సిరి న్యూస్) ఏడుపాయలకు జనం పోటెత్తారు.. ఎటు చూసినా జనమే జనం.. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యాటక ఉత్సవమైన ఏడుపాయల జాతర ఆదివారం అట్టహాసంగా ప్రారంభమైంది. మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్ దంపతులు దుర్గమ్మ తల్లికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించి జాతరను ప్రారంభించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈఓ వీరేశం, పూజారులు ఎమ్మెల్యే కు పూర్ణ కుంభం తో స్వాగతం పలికారు. మరోవైపు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు వనదుర్గ మాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. జిల్లా ఎస్పి శ్రీనివాస్ రావు నేతృత్వంలో గట్టి బందోబస్తూ ఏర్పాటు చేశారు. మూడురోజుల పాటుజరిగే ఈ జాతర కోసం మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జిల్లాలనుంచి ఆశేష ప్రజానీకం తరలివచ్చింది.

## గుమ్మడిదల మున్సిపాలిటీలో బీఆర్ఎస్ సత్తా

చైర్మన్ ఎవరు? రాజకీయ ఉత్కంఠ!

- బీఆర్ఎస్ దూకుడు
- గుమ్మడిదల పీఠంపై ఇరు పార్టీల గురి..
- సంబరాల్లో కాంగ్రెస్ కౌన్సిలర్లు
- క్యాంప్ రాజకీయాలతో ఉత్కంఠతకు తెర



5

## సమాజంలో అందరూ సమానులే

- సమానత్వం కోసం సమాజ మార్పు అవసరం: ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి
- సంత్ సేవాలాల్ జయంతి

2



## ఐదు అంశాలకు దూరంగా ఉంచండి

- విద్యార్థులు ప్రణాళికతో చదివితే విజయం మీదే
- సినిమా, క్రికెట్ , కంప్యూటర్, సెల్ ఫోన్, టీవీలకు కాస్త దూరంగా ఉండండి

2



# ఐదు అంశాలకు దూరంగా ఉంచండి

- విద్యార్థులు ప్రణాళికతో చదివితే విజయం మీదే
- సినిమా, క్రికెట్ , కంప్యూటర్, సెల్ ఫోన్, టీవీలకు కాస్త దూరంగా ఉండండి



**సిరి న్యూస్, గుమ్మడిదల :** పదవ తరగతి పరీక్షలు సమీపిస్తుండడంతో విద్యార్థులు అటు వారి తల్లిదండ్రులలో రోజురోజుకు ఆందోళన తీవ్రమౌతుంది అయితే కొన్ని సూచనలు పాటిస్తూ చదివితే పరీక్షలలో అత్యుత్తమ మార్కులు సాధించి మంచి మార్కులతో పాస్ అయ్యే అవకాశాలు ఉన్నాయని నిపుణులు అంటున్నారు ప్రధానంగా 5 అంశాలకు లకు దూరంగా ఉంటే పరీక్షలలో విజయం సాధించవచ్చు అని వారు పేర్కొంటున్నారు

## పరీక్షల సమయంలో క్రికెట్ ఫీవర్ మంచిది కాదు

పదవ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులు క్రికెట్ ఫీవర్ నుంచి దూరమైతేనే పరీక్షల పైన శ్రద్ధ చూపగలరు. తల్లిదండ్రులు పిల్లలను కూర్చోబెట్టుకొని కాసేపైన పరీక్షల గురించి కౌన్సిలింగ్ చేస్తే తప్ప వారి ప్రవర్తనలో మార్పును ఆశించలేం పదవ తరగతి ఉత్తీర్ణత అయితే భవిష్యత్తులో ముందడుగు వేస్తారనే విషయాన్ని ప్రత్యక్షంగా చెప్పుతూ క్రికెట్ చూస్తూ కోల్పోయే సమయాన్ని పిల్లలకు వివరించాలి. పరీక్షల సమయంలోనే మినీ ప్రపంచ కప్ ఛాంపియన్షిప్ ట్రోఫీ మొదలవుతుంది. వాటికి దూరంగా ఉంచడానికి ప్రయత్నం చేయండి.

## సినిమాలకు దూరంగా ఉండాలి

పదవ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులు వారి మిత్రులతో కలిసి సినిమాలు చూడకపోవడం చాలా మంచిది. సినిమాల గురించి విషయాలను తరగతి గదిలో తరగతి బయట చర్చించకపోవడం మంచిది. అదే విషయంగా పుస్తకాలపై పట్టు సాధించాలంటే ఈ మూడు చిట్కాలు తప్పక పాటించాలి. మంచి ప్రణాళికతో కూడిన చదువును ప్లాన్ చేసుకోవాలి. క్రమం తప్పకుండా అభ్యాసనం చేయాలి. క్రమశిక్షణతో కూడిన ప్రిపరేషన్ చేయడం వలన ప్రతిరోజు ఒక క్రమమైన పద్ధతిగా కూడిన టైం టేబుల్ ను ముందుగానే పెంచుకోవాలి.

## సెల్ ఫోన్ కు దూరంగా ఉంటేనే ఆశించిన ఫలితాలు

ప్రస్తుత కాలంలో విద్యార్థులు అరచేతులు ప్రపంచమంతా కనిపిస్తుందని భ్రమతో ఎల్లప్పుడూ సెల్ ఫోన్లు చేతిలో పట్టుకొని పుస్తకాలకు దూరంగా ఉంటున్నారు. ఇది పరీక్షలపై ప్రభావం చూపడమే కాకుండా వ్యక్తిగతంగాను విద్యార్థులు విలువైన సమయాన్ని నష్టపోతున్నారు చదువులకు సంబంధించిన అంశాలను మైండ్ మ్యాపింగ్ ద్వారా కొత్త కొత్త ట్రిక్స్ తో చదవడానికి సెల్ ఫోన్ లకు దూరంగా ఉండడం అత్యవసరం సెల్ఫోన్లో గేమ్స్ పాటలు సినిమాలు దూరంగా ఉంటేనే రానున్న పదవ తరగతి పరీక్షలకు సంసిద్ధత అనేది సాధ్యమవుతుందని గుర్తుంచుకోవాలి. దీనికి తల్లిదండ్రులు పిల్లలను సెల్ఫోన్లకు దూరంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది

## కేబుల్ టీవీ లకు దూరమైతేనే పుస్తకాలపై శ్రద్ధ

గ్రామీణ ప్రాంతాలలో 10వ తరగతి చదివే విద్యార్థులు తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలుగా వ్యవసాయ పనుల్లో అధిక సంఖ్యలో నిమగ్నమవుతుంటారు వారి పిల్లలు మాత్రం కేబుల్ టీవీ ప్రసారాల్లో మునిగిపోతారు దీంతో పుస్తకాలకు దూరంగా ఉంటున్నారు. పరీక్షలు దగ్గర పడే కొద్దీ తల్లిదండ్రులకు టెన్షన్ పెరుగుతుంది. కేబుల్ టీవీ కనెక్షన్ తీసివేయకుండా నిర్ణీత సమయంలో మాత్రమే టీవీ చూడాలని తల్లిదండ్రులు పిల్లలకు సూచన ఇవ్వాలి. దీంతో కొంత మేరకు కావాల్సిన ప్రిపరేషన్ జరుగుతుంది తల్లిదండ్రులు స్నేహపూరిత వాతావరణంలో 10వ తరగతి పరీక్షల సంసిద్ధతను గురించి వివరించాలి

## కంప్యూటర్ చాటింగ్ వద్దు

ప్రస్తుత తరుణంలో కంప్యూటర్ తో అందరికీ అనుసంధానం ఎక్కువైంది. విద్యార్థులు తల్లిదండ్రులకు తెలియకుండానే కంప్యూటర్లో ఇంటర్నెట్లో తల దూర్చి కాలం గడిపేస్తూ పుస్తకాలకు దూరంగా ఉంటున్నారు పనికిరాని అంశాలను చూస్తూ విలువైన సమయాన్ని వృధా చేసుకుంటున్నారు క్రమశిక్షణతో కూడిన చదువు పట్టుదల అంకితభావం ఉంటేనే ఆశించిన ఫలితాలను సాధించడానికి అవకాశం ఉంది.











# సమాజంలో అందరూ సమానులే

- సమానత్వం కోసం సమాజ మార్పు అవసరం: ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి
- సంత్ సేవాలాల్ జయంతి

**శివ్వంపేట ఫిబ్రవరి 15 ( సిరి న్యూస్ )** సమాజంలో అందరూ సమానమేనని ఆలోచన మనందరిలో ఉండాలని, సమానత్వం కోసం సమాజ మార్పు అవసరమేనని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. సద్గురు శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకల సందర్భంగా తిమ్మాపూర్ సబ్ స్టేషన్, చిన్నగొట్టిముక్కుల శివారులో బంజారా సోదురులు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో ఆమె ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గిరిజన సోదరులతో కలిసి సేవాలాల్ మహారాజ్, జగదాంబ మాత ఆలయాల ముందు జరిపిన బోగ్ బండార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని పూజలు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సద్గురు సేవాలాల్ చూపిన సన్మార్గంలో మనమంతా నడవాలని ఆమె సూచించారు.చదువుతోనే సమాజంలో ఎంతో మార్పు కలుగుతుందని,చదువు అందరికి ముఖ్యమేనని,ఆధ్యాత్మిక మార్గాన్ని చూపిన సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి ప్రభుత్వం తరుపున స్థలం అప్పగించడం జరిగిందని, వచ్చే యేడు నాటికీ ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసుకుందామని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జడ్పీ మాజీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, యాదాగౌడ్,కొడకంచి శ్రీనివాస్ గౌడ్,నిర్వాహకులు తీజస్విని రాజేందర్ నాయక్, హర్జనాయక్, కిషన్ నాయక్, రంగీల ఆంజనేయులు, కమలపూల్ సింగ్, గేమ్ సింగ్, రాజ్ కుమార్,సర్పంచులు నారాయణ రావు,సహాదేవ్, లక్ష్మీ దుర్గ్య నాయక్, విజయ్ నాయక్,



ఉపసర్పంచ్ పాపయ్య, మునావత్ రవి నాయక్,రమేష్, తిరుపతి రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

# జన జాతర

- ఏడుపాయల కు పోటేత్తిన భక్తులు
- జాతరను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్
- ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పణ
- చలి గంగస్నానాలు.. శివసత్తుల సిగాలు
- జన సంద్రంగా మంజీరా తీరం
- దుర్గమ్మ తల్లిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు
- గట్టి బందోబస్తూ ఏర్పాటుచేసిన పోలీస్ శాఖ



మెదక్ ప్రతినిధి/పాపన్నపేట:పిబ్రవరి15(సిరి న్యూస్) ఏడుపాయలకు జనం పోటెత్తారు ఎటు చూసినా జనమే జనం... మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పర్యాటక ఉత్సవమైన ఏడుపాయల జాతర ఆదివారం అట్టహాసంగా ప్రారంభమైంది. మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు దంపతులు దుర్గమ్మ తల్లికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున



పట్టు వస్త్రాలు సమర్పించి జాతరను ప్రారంభించారు. తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన ఏడుపాయల వనదుర్గ భవాని జాతర అంగరంగ వైభవంగా మొదలైంది.ఎమ్మెల్యే దంపతులు ఉదయం 11 గంటలకు ఏడుపాయలకు చేరుకున్నారు. జాతర ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ ఈఓ వీరేశం లు ఆలయ మర్యాదల ప్రకారం వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఈఓ కార్యాలయం నుంచి పట్టు వస్త్రాలు తీసుకెళ్లి దుర్గమ్మ తల్లికి సమర్పించారు. మూడురోజుల పాటు జరిగే ఈ జాతర కోసం మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జిల్లాలనుంచి ఆశేష ప్రజానీకం తరలి వచ్చింది. మరోవైపు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు వనదుర్గ మాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు.ఏడుపాయల ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే రోహిత్ రావు తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి మరిన్ని నిధులు తెస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే రూ 30కోట్ల నిధులు ఏడుపాయల అభివృద్ధి కోసం తీసుకొచ్చినట్లు ఎమ్మెల్యే రోహిత్ రావు వివరించారు.

### విశేష అలంకరణ... ఆశేష జనవాహిని

రాతి గుహలో కొలువైన వన దుర్గ భవాని మాతకు తెల్లవారు జామునే పూజారులు అభిషేకం నిర్వహించి, అమ్మవారి విగ్రహానికి పట్టుచీర, బంగారు కిరీటం, పసిడి హారాలు, ముక్కుపుడక, వెండి కన్నులతో.. గజమాల, నిమ్మకాయలతో అలంకరణ చేశారు. జాతర కోసం వివిధ ప్రాంతాల నుంచి వేలాది మం సందర్శకులు తెల్ల వారుజామున బస్సు లు, ట్రాక్టర్లు, ఆటోలు, కార్లు తదితర వాహనాల్లో ఏడు పాయ లకు చేరుకున్నారు. మంజీర నదిలో చలిగంగ స్నానాలు చేసి బారులు తీరి అమ్మవారిని దర్శించుకున్నారు. ఘనపురం ఆనకట్ట తీరం, చెక్ డ్యాం, ఆలయం ముందుబ్రిడ్జి ప్రాంతా లు, ఫౌంటెన్ల వద్ద స్నానాలుచేసే వారితో మంజీర తీరం కీటకిటలాడింది. అనంతరం సందర్శకులు శివ దీక్షలు చేపట్టారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గుడి వద్దకు నడిచే ఫ్రీ బస్సును ప్రారంభించారు.

### హోరేత్తిన భక్తుల సందడి

కొంతమంది భక్తులు సిగాలు ఊగుతూ దుర్గామాతకు జై అంటూ డప్పు చప్పుళ్ళు, బ్యాండు మేళాల మధ్య ఊరేగింపుగా వచ్చి దుర్గమ్మతల్లికి మొక్కులు చెల్లిం మరికొంత మంది మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు కొందరు బోనాలు ఉరేగించగా ఇంకొంత మంది తలనీలాలు, ఒడిబియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం పూట సందర్శకుల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ రాను రాను సాయంత్రానికి జనం తాకిడి ఎక్కువైంది. ఘనపురం ఆయకట్టు, పోతంశెట్టి పల్లి, నాగ్సన్పల్లి దారులన్నీ ఏడుపాయలకే అన్నట్లు జనంతో కిటకిటలాడాయి. సందర్శకులకు ఎక్కడా ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా మెదక్ డిఎస్పీ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో పోలీ సులు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు. వాహనాలన్నింటిని రెండు కిలోమీటర్ల దూరంలోనే పార్కింగ్ చేయిస్తు న్నారు. దీంతో జాతరలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడలేదు. అమ్మవారి ఆలయం ముందు కూడా రెండు బ్రిడ్జిలను సందర్శకుల రాకపోకలకు అనుగుణంగా వినియోగించుకునేలా చర్యలు చేపట్టారు. దీంతో ఎలాంటిఇబ్బందులు కలుగలేదు. స్నాన ఘట్టాల వద్ద గజ ఈతగాళు నిరంతరం పహారా కాస్తూ సందర్శకులు లోతైన ప్రదే శాల్లోకి వెళ్లకుండా చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా జాతరలో పారిశుధ్య కార్మికులు ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తు న్నారు. తాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా చర్యలు చేపట్టారు. ఇరిగేషన్ అధికారులు జాతర లోనే మకాం వేసి ఘనపురం నీటిని క్రమబద్ధంగా వదులు తున్నారు.. విద్యుత్ సమస్య తలెత్తకుండా ట్రాన్స్కో అధికారులు చర్యలు. తీసుకున్నారు. వైద్య ఆరోగ్య శాఖ మెడికల్ క్యాంపు ఏర్పాటు. చేసి వైద్య సేవలందిస్తుంది. ఏడుపాయల జాతర ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ ఈఓ వీరేశం లతో పాటు దేవాదాయ శాఖ ఉద్యోగులు, సిబ్బంది జాతరలో నిరంతర సేవలు అందిస్తున్నారు. ఏడుపాయల జాతరలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. అలాగే అమ్మవారి ఆలయం వద్ద మెటల్ డిటెక్టర్లు ఏర్పాటుచేసి తనిఖీలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మెంచునగేష్,అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్, జిల్లా పంచాయితీ అధికారి యాదయ్య, డిప్యూటీ తహసీల్దార్ చరణ్ సింగ్, ఆర్ఐ నాగరాజు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మల్లప్ప, ప్రశాంత్ రెడ్డి, శ్రీకాంతప్ప మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోవింద్ నాయక్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు భరత్ గౌడ్, ఆలయ పూజారులు తదితరులు పాల్గొన్నారు.



### దుర్గమ్మ చల్లగా దీవించమ్మ

పాపన్నపేట్, ఫిబ్రవరి, 15 (సిరి న్యూస్): మెదక్ జిల్లా ప్రసిద్ధి చెందిన ఏడుపాయల వన దుర్గ భవాని ఆలయం వద్ద మహాశివరాత్రి జాతర అత్యంత వైభవంగా ఆదివారం రోజు ప్రారంభమైంది. కొండకోనల్లో వెలిసినటువంటి అమ్మను దర్శించుకోవడానికి సుదూర ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తరలివస్తున్నారు. భక్తి శ్రద్ధలతో అమ్మను పూజించడం భక్తులకు అనాదిగా వస్తున్న ఆనవాయితీ, మహాశివరాత్రి రోజు అమ్మవారి సన్నిధిలో ఉపవాసాలతో సాయంత్రం వరకు ఉండి దుర్గామాతను పూజించి అనంతరం పండ్లు భక్తులు ప్రసాదంగా తీసుకుంటారు. మహాశివరాత్రి అనగాని ఎక్కువ శాతం శివాలయాలు శివుడి నామస్మరణతో మారుమోగుతాయి కానీ వన దుర్గ భవాని ఆలయం వద్ద మహాశివరాత్రి రోజు నుండి మూడు రోజులపాటు జాతర జరగడం గొప్ప విశేషం, ఈ జాతరకు భాషా బేధం లేకుండా భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు, వచ్చే భక్తులకు బస్సు సౌకర్యం అన్ని ముఖ్యమైన ప్రాంతాల నుండి ఏడుపాయలకు వచ్చేలా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు వారు భారీ బందోబస్తు నిర్వహించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ ప్రత్యేక అధికారిగా మరియు ఆలయ ఈవో వీరేశం జాతర పనులను దగ్గరుండి తమ సిబ్బంది తో అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.

### అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ దంపతులు

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయాలలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు వనదుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అంతకుముందు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ మహా జాతరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ట్రాఫిక్, త్రాగునీరు, విద్యుత్, పరిశుభ్రత కార్యక్రమాలను ఎప్పటికప్పుడు అధికారులు పరిశీలించాలన్నారు. భక్తులందరూ మూడు రోజులు పాటు జరిగే జాతరలో ప్రశాంతంగా దర్శనాలు , ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని పేర్కొన్నారు. అనంతరం ఉచిత మహిళా బస్సు ను కలెక్టర్ ప్రారంభించారు. అదనపు కలెక్టర్ నగేష్, ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ , చంద్రశేఖర్ ,ఆలయ కార్యనిర్వహణాధికారి వీరేశం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# జన జాతర

## ఏడుపాయల కు పోటేత్తిన భక్తులు





ఏడుపాయలకు జనం పోటెత్తారు ఎటు చూసినా జనమే జనం...

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పర్యాటక ఉత్సవమైన ఏడుపాయల జాతర ఆదివారం అట్టహాసంగా ప్రారంభమైంది. మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు దంపతులు దుర్గమ్మ తల్లికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు సమర్పించి జాతరను ప్రారంభించారు. జాతర ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ ఈఓ వీరేశం లు ఆలయ మర్యాదల ప్రకారం వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఈఓ కార్యాలయం నుంచి పట్టు వస్త్రాలు తీసుకెళ్లి దుర్గమ్మ తల్లికి సమర్పించారు. మూడురోజుల పాటుజరిగే ఈ జాతర కోసం మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జిల్లాలనుంచి ఆశేష ప్రజానీకం తరలి వచ్చింది. మరోవైపు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు వనదుర్గ మాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.














# గుమ్మడిదల మున్సిపాలిటీలో బీఆర్ఎస్ సత్తా



## చైర్మన్ ఎవరు? రాజకీయ ఉత్కంఠ!

- బీఆర్ఎస్ దూకుడు
- గుమ్మడిదల పీఠంపై ఇరు పార్టీల గురి..
- సంబరాల్లో కాంగ్రెస్ కౌన్సిలర్లు
- క్యాంప్ రాజకీయాలతో ఉత్కంఠతకు తెర

**గుమ్మడిదల మున్సిపాలిటీ చైర్మన్ పదవిపై నెలకొన్న ఉత్కంఠతకు త్వరలోనే తెరపడనున్నది. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఊహించని విధంగా తీర్పునిస్తూ బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని సైతం పక్కనపెట్టి బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించారు.**

(గుమ్మడిదల రూరల్, సిరి న్యూస్)

### 22లో 15 స్థానాలు బీఆర్ఎస్ ఖాతాలో

మొత్తం 22 వార్డుల గల గుమ్మడిదల మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ 15 స్థానాలు కైవసం చేసుకుని స్పష్టమైన ఆధిక్యాన్ని సాధించింది. దీంతో మున్సిపల్ పీఠం బీఆర్ఎస్ ఖాతాలో పడటం ఖాయమైంది. అయితే, ఈ 15 మంది గెలిచిన కౌన్సిలర్లలో ఎవరు చైర్మన్ అవుతారనే అంశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

### బీసీ జనరల్ రిజర్వేషన్ – పోటీలో పలువురు

చైర్మన్ పదవి బీసీ జనరల్‌కు రిజర్వ్ కావడంతో బీసీ వర్గానికి చెందిన గెలిచిన కౌన్సిలర్లు పోటీలో నిలుస్తున్నారు. “నేనంటే నేను” అంటూ పలువురు తమ తమ వాదనలు వినిపిస్తున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ అధిష్ఠానం అందరినీ క్యాంప్‌కు తరలించి చర్చలు ప్రారంభించింది. 11వ వార్డు నుంచి విజయం సాధించిన కుమార్ గౌడ్, మూడో వార్డు నుంచి గెలుపొందిన అభి శెట్టి రాజశేఖర్ మున్సిపల్ చైర్మన్ పదవికి పోటీ పడుతున్నట్లు తెలిసింది.

### వైస్ చైర్మన్ పదవిపై ఆసక్తి

చైర్మన్ పదవి బీసీకి ఇస్తే, వైస్ చైర్మన్ పదవి ఓసీకి ఇవ్వాలని మరో వర్గం పట్టుబడుతోంది. ఈ విషయంలో కూడా తీవ్ర చర్చలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి వైస్ చైర్మన్ పదవి తనకే ఇవ్వాలంటూ పట్టు పడినట్లు ఉన్నట్లు సమాచారం. టిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత పార్టీని తన భుజస్కందాలపై వేసుకొని గుమ్మడిదల మండలంలో మాత్రం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కంటే ముందు వరుసలో వచ్చిన విషయం అందరికీ తెలిసినదే. సర్పంచ్ ఎన్నికలలో సైతం అధికార పార్టీకి ధీటుగా స్థానాలు గెలుచుకోవడం మున్సిపాలిటీలో చైర్మన్ పదవిని గెలుచుకునే స్థాయికి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన గోవర్ధన్ రెడ్డి భార్య సంధ్య కు మున్సిపల్ చైర్మన్ పదవి పట్టం కట్టాలని పలువురు కార్యకర్తల అభిప్రాయలు వ్యక్త పరుస్తున్నారు.

### అధికారంలో లేకున్నా విజయం – చర్చనీయాంశం

రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోయిన తర్వాత కూడా బీఆర్ఎస్ పార్టీ మండల స్థాయిలో బలాన్ని చాటుకోవడం విశేషంగా మారింది. ప్రభుత్వంలో లేక పోయినా 22లో 15 స్థానాలు గెలుచుకోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న కీలక నాయకులను సైతం ఓడించి బీఆర్ఎస్ పార్టీ విజయకేతనం ఎగరవేసింది.

### నిర్ణయం ఎప్పుడు?

చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపికపై పార్టీ అధిష్ఠానం తుది నిర్ణయం తీసుకునే దశకు చేరుకుంది. క్యాంప్ రాజకీయాలకు ముగింపు పలుకుతూ త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. సోమవారం చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నుకోవడం తప్పనిసరి కాబట్టి క్యాంపులో ఉన్న అభ్యర్థులు నిర్ణయానికి వచ్చి ఎన్నుకునే అవకాశం ఉంది గుమ్మడిదల మున్సిపాలిటీ పీఠం ఎవరికి వరించబోతుందో అన్న ఉత్కంఠకు త్వరలోనే తెరపడనుంది.



# శంకర్ తండాలో శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు

- ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం





**శివ్వంపేట ఫిబ్రవరి 15 ( సిరి న్యూస్):** శివంపేట మండల కేంద్రంలోని భీమ్లా తండా గ్రామపంచాయతీ పరిధిలోని శంకర్ తండాలో శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగా. అనంతరం గిరిజన సోదరులు మాట్లాడుతూ సమాజంలో అందరూ సమాన మేనని ఆలోచన మనందరిలో ఉండాలని, సమానత్వం కోసం సమాజ మార్పు అవసర మేనని బంజర నాయకులు అన్నారు.సద్గురు శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకల సందర్భంగా భీమ్లా తండా గ్రామపంచాయతీ పరిధిలోని శంకర్ తండాలో బంజారా సోదురులు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో ముఖ్య అతిథులుగా ఉసిరిక పల్లి సర్పంచ్ మగ్రి సుజాత కృష్ణారెడ్డి, బిమ్లతాండ సర్పంచ్ కెతావత్ లక్ష్మి దుర్గ నాయక్, కృష్ణారావు శ్రీనివాస్ గౌడ్, నరేష్ హాజరయ్యారు. గిరిజన సోదరులతో కలిసి సేవాలాల్ మహారాజ్, జగదాంబ మాత ఆలయాల ముందు జరిపిన బోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. ఈసందర్భంగా బంజారా నాయకులు మాట్లాడుతూ సద్గురు సేవాలాల్ చూపిన సన్మార్గంలో మనమంతా నడవాలని సూచించారు. సేవాలాల్ జయంతిలో పాల్గొన్న భక్తులకు శంకర్ తండా ఆలయ కమిటీ సభ్యులు తండా పెద్దలు యువకులు అన్నదానం ఏర్పాటు చేశారు.

**పబ్బ మహేష్ గుప్త జన్మదిన సందర్భంగా పండ్లు పంపిణీ**

అభినవ దాన కర్ణుడు నియోజకవర్గంలో అవసరం ఉన్న ప్రతి నాయకుడికి ఆర్థిక సాయం చేస్తూ ప్రజల మన్ననలు పొందిన శివంపేట్ తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా జన్మదిన సందర్భంగా ఉసిరి కాపల్లి సర్పంచ్ మగ్రి సుజాత కృష్ణారెడ్డి శంకర్ తండా సేవాలాల్ ఆలయం వద్ద పండ్లు పంపిణీ చేయడం. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కృష్ణారావు,శ్రీనివాస్ గౌడ్, వేణు, జనార్దన్ రెడ్డి, గోపాల్ నిరుడి కృష్ణ, నరసింహారెడ్డి ధర్మేందర్ రెడ్డి, శ్యామ్,జయంత్, ప్రశాంత్, రమేష్, హిరసింగ్, నరేష్, తుకరం, గంగ శంకర్ తండా యువకులు తండా పెద్దలు బిమ్లతండ గ్రామపంచాయతీ పరిధిలోని యువకులు తదితరులు పాల్గొన్నారు

# గులాబీ గూటికి జిన్నారం మున్సిపల్ స్వతంత్ర అభ్యర్థి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజుల సమక్షంలో
- బిఆర్ఎస్ లో చేరిన జిన్నారం 5వ వార్డు స్వతంత్ర అభ్యర్థి శిల్పా నాగరాజు



**పటాన్ చెరు , పిబ్రవరి 15, (సిరి న్యూస్):** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయ కత్వంలో పని చేసేందుకు మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన స్వతంత్ర అభ్యర్థులు సైతం గులాబీ గూటికి చేరుతు న్నారు. తాజాగా పటాన్ చెరు నియోజకవర్గం జిన్నారం మున్సిపల్ పరిధిలోని ఐదవ వార్డు నుండి స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించిన శిల్పా నాగరాజు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆదివారం సాయంత్రం పటాన్ చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావే శంలో... పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజుల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయ కత్వంలో గత దశాబ్ద కాలంలో పటాన్చెరు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై స్వతంత్ర అభ్యర్థులు సైతం బిఆర్ఎస్ పార్టీలో చేరుతు న్నారని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్ట బోతుందని తెలిపారు. ఇందుకు సంపూర్ణ సహకారం అందించిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు.. పూర్తి విశ్వాసంతో ఆశీర్వదించిన ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, రాజ్ కుమార్, కృష్ణ, గోవింద్, మచ్చేందర్, షకీల్, తదిత రులు పాల్గొన్నారు.



# ప్రముఖ సంఘ సేవకుడు రాజిరెడ్డి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



**రామాయంపేట, ఫిబ్రవరి 15(సిరి న్యూస్) :** రామాయంపేట మండలం ఆర్ వెంకటాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు, నిస్వార్థపరుడు, సేవయే పరమావధిగా భావించే ఆ గ్రామానికి చెందిన వెంకు గారి రాజిరెడ్డి మహాశివరాత్రి పర్వదినం రోజున సేవా కార్యక్రమాలు చేపట్టారు. గ్రామంలో యాదవ సంఘం వద్ద రాజిరెడ్డి నూతన బోరు వేయించి ప్రారంభించారు. అంతేకాకుండా ఆపదలో ఉన్న వ్యక్తులను ఆదుకోవడంలో రాజిరెడ్డి ముందు వరుసలో ఉంటారు. కరోనా సమయంలో రాజిరెడ్డి చేసిన సేవలు మరువ రానివి. ఈ సందర్భంగా R. వెంకటా పురం గ్రామస్తులు రాజిరెడ్డిని ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వ్యక్తులను ఆదుకోవడం జరుగుతుంది అని తెలిపారు.

## వీరభద్ర స్వామి ఆలయంలో బారులు తీసిన భక్తులు



**గుమ్మడిదల, ఫిబ్రవరి 15 (సిరి న్యూస్) :** బొంతపల్లి శ్రీ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్క రించుకొని భక్తులు భారీగా తరలివ చ్చారు. ఆదివారం తెల్లవారుజాము నుంచే స్వామివారి దర్శనార్థం భక్తులు బారులు తీశారు. ప్రసిద్ధ దైవక్షేత్రంగా పేరుగాంచిన ఈ ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఉదయం నుంచి రాత్రి వరకు నిరంతర దర్శనాలు కొనసాగగా, భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం ఉపవాస దీక్షలను విరమించిన అనంతరం ఆలయ ప్రాంగణంలో జాగారం నిర్వహించి భజన కార్యక్రమాలు చేపట్టారు. భక్తుల రద్దీతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. శివనామస్మరణతో ఆలయం మార్మోగింది.


# భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు



**అమీన్ పూర్, ఫిబ్రవరి 15 (సిరి న్యూస్) :** శివరాత్రి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రముఖ పుణ్యక్షేత్ర మైన అమీన్ పూర్ బీరంగూడ భ్రమ రాంబిక మల్లికార్జున స్వామి ఆలయా నికి తెల్లవారుజాము నుంచే భక్తుల తాకిడి మొదలైంది. అమీన్ పూర్ గ్రేటర్ పరిధిలోని బీరంగూడ గుట్ట శ్రీ భ్రమ రాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో తెల్లవారుజామున 2 గంటల నుంచే లింగోద్భవం, స్వామివారికి పంచామృత అభిషేకాలు, ప్రత్యేక పూజలు ప్రారంభించారు. 4గంటలకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకంతో శివలింగానికి పంచామృతాభిషేకాలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, ప్రధాన అర్చకులు ప్రహ్లాద, ఈఓ శశిధర్ గుప్తా అధ్వర్యంలో భక్తులు అభిషేకాలు ప్రారంభమ య్యాయి. శ్రీశైలంకు వెళ్లి దర్శించుకోలేని భక్తులకు మినీ శ్రీశైలంగా పేరుగాంచిన భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకోవడం జరు గుతుందని ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్ అన్నారు. మునుపెన్నడూ లేని విధంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనం సజావుగా త్వరగా జరగడంతో పాలక మండలి సభ్యులను భక్తులు అభినం దిస్తున్నారు. మూడు రోజుల పాటు ఈ ఉత్సవాలు జరు గుతాయని సుధాకర్ యాదవ్ చెప్పారు.



# మహాశివరాత్రి సందర్భంగా భక్తులతో
# కిటకిటలాడుతున్న వీరభద్రస్వామి ఆలయం



▪ డీఎస్పీ ప్రభాకర్రావు దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు



**గుమ్మడిదల రూరల్, ఫిబ్రవరి 15 ( సిరి న్యూస్) :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బొంతపల్లి శ్రీ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి ఆలయం భక్తులతో పోటెత్తింది. ఈ సందర్భంగా డీఎస్పీ ప్రభాకర్ రావు దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి గ్రామంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా డీఎస్పీ ప్రభాకర్ రావు తన కుటుంబ సభ్యులతో కలిసి వీరభద్ర స్వామి ఆలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి డైరెక్టర్లు భాజ భాస్కర్ గౌడ్ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు తెల్లవారుజాము నుంచే "ఓం నమః శివాయ" నామస్మరణతో బొంతపల్లి మారుమోగింది. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల నుంచే కాకుండా చుట్టుపక్కల జిల్లాల నుండి వేలాదిమంది భక్తులు తరలిరావడంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి మహాశివరాత్రిని పురస్కరించుకుని వీరభద్ర స్వామికి పంచామృతాభిషేకాలు మహాన్యాసపూర్వక రుద్రాభిషేకాలు మరియు బిల్వార్చనలు వైభవంగా జరిగాయి భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని డీఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. క్యూ లైన్లలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు ఇటీవల పటాన్‌చెరు ఎమ్మెల్యే మరియు ఇతర నేతలు ఈ ఆలయ అభివృద్ధికి రూ. 8.4 కోట్ల అంచనా వ్యయంతో నూతన రాజగోపురం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సంగతి తెలిసిందే 500 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన ఈ పురాతన శైవ క్షేత్రంలో, శివరాత్రి జాతర ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి డైరెక్టర్ భాజ భాస్కర్ గౌడ్ ఎస్ ఐ లక్ష్మీ కాంత్ రెడ్డి పోలీస్ సిబ్బంది లు అర్చకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు



## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయాన్ని దర్శించుకున్న
# సినీ నటుడు మంచి మనోజ్ కుమార్ దంపతులు



**అమీన్ పూర్, ఫిబ్రవరి 15, (సిరి న్యూస్) :** అమీన్ పూర్ గ్రేటర్ పరిధిలోని బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామినీ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రముఖ సినీ నటుడు మంచు మనోజ్ దంపతులు. మల్లికార్జున స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి పురష్కరించుకునీ ఉదయం నుండే ప్రత్యేక అభిషేకాలు పూజలు, పంచాగృత అభిషేకం విశేషా అలంకరణతో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ నిర్వాహకులు, ఈ ఆలయానికి ప్రముఖ సినీ నటుడు మంచు మనోజ్ కుటుంబ సమేతంగ విచ్చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్ శాలువాతో సన్మానించారు, ఈ సందర్భంగ మనోజ్ కుమార్ మాట్లాడుతూ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం గురించి ఇప్పటివరకు విన్నాను కానీ చూడలేదు, యాలయాన్ని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, ఆలయ చైర్మన్, ఆలయ అధికారులు వచ్చే భక్తులకు చేసిన ఏర్పాట్లు కూడ బాగున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సుధాకర్ కమిటీ సభ్యులు ఆలయ నిర్వాహకులు సిబ్బంది అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## మునిపల్లి మండల ప్రజలకు
# మహాశివరాత్రి శుభాకాంక్షలు



**మునిపల్లి ఫిబ్రవరి 15 (సిరి న్యూస్) :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మునిపల్లి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రసూల్ పటేల్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాశివరాత్రి హిందువుల ప్రధాన ఆధ్యాత్మిక పండుగలలో ఒకటిగా భావించబడుతుందని పేర్కొన్నారు. మాఘ బహుళ చతుర్దశి రోజున భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టి, ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ పరమేశ్వరుని ఆరాధిస్తారని తెలిపారు. గ్రామాల్లో శివనామస్మరణతో దేవాలయాలు మార్మోగుతూ ఆధ్యాత్మిక వాతావరణం నెలకొన్నట్లు చెప్పారు. శివపురాణం ప్రకారం శివరాత్రి నాడే పరమేశ్వరుడు లింగాకారంలో ఆవిర్భవించాడని పురాణాలు వివరిస్తాయని తెలిపారు. ఆదిదేవుడిగా, సర్వజ్ఞుడిగా, భోళాశంకరుడిగా ప్రసిద్ధుడైన పరమశివుడు భక్తుల కోరికలను తీర్చే దైవంగా విశ్వసించబడుతున్నాడని పేర్కొన్నారు. ఈ మహాశివరాత్రి ప్రతి ఇంటిలో శాంతి, సౌఖ్యం, ఐశ్వర్యాలు నింపాలని ఆకాంక్షిస్తూ, మండల ప్రజలు ఐక్యంగా ముందుకు సాగి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని రసూల్ పటేల్ పిలుపునిచ్చారు.

# ఆలయాల్లో శివ రాత్రి పూజలు



**పటాన్ చెరు, పిబ్రవరి 15, (సిరి న్యూస్):** మహా శివరాత్రి సందర్భంగా ఆదివారం నాడు పటాన్ చెరు లోని వివిధ దేవాలయాల్లో ఉదయం నుంచే ప్రత్యేక పూజలు, అర్చన లు ప్రారంభం చేశారు. పట్టణం లోని శివాలయం లో తాజా మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, ఎం డీ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మాదిరి ప్రిథ్వీరాజ్, తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని ఇంద్రేశం లో ఉన్న ఇంద్రేశ్వర స్వామి ఆలయంలో దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. పార్కింగ్ కూడా స్థలం సరిపోలేదు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శివ పార్వతీల కల్యాణం నిర్వహించారు. దేవాలయం మొత్తం భక్తులతో కిట కిట లాడింది. అయితే ఇక్కడ పోలీస్ బందోబస్తు మాత్రం కనిపించ లేదు. దాంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడి కొద్ది సేపు అంతరాయం ఏర్పడింది.

# సర్పంచ్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ



**సదాశివపేట. ఫిబ్రవరి 15. (సిరిన్యూస్) :** నంది కంది సర్పంచ్ రాచర్ల స్రవంతి విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మహా శివరాత్రి సందర్భంగా ఉపవాస దీక్షలు చేపట్టినటువంటి భక్తులకు శ్రీరామలింగేశ్వరం ఆలయంలో పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి మహాశివరాత్రిని పురస్కరించుకొని భక్తులకు పండ్లు పంపిణీ చేయడం జరిగిందిఅన్నారు. పరమశివుని ఆశీర్వాదాలు అందరిపై ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు.

# కౌన్సిలర్ గెలుపు కార్యకర్త పాదయాత్ర



**సదాశివపేట. ఫిబ్రవరి 15. (సిరిన్యూస్) :** 26వ వార్డులో అపర్ణ శివరాజ్ పాటిల్ గెలుపు కొరకు అహర్నిశలు కృషిచేసిన వార్డు సభ్యులు గెలిచిన అనంతరం పాదయాత్రగా ఆ గణేశుని దర్శనానికి వస్తానాని, బత్తుల అనిల్ వారితో పాటు వార్డు సభ్యులు మొక్కు తీర్చుకోవడానికి సంగారెడ్డి చౌరస్తా శివాలయం నుండి గణేష్ గడ్డ వినాయకుని దర్శనానికి పాదయాత్రగా వెళ్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కను చెల్లించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా 26వ వార్డు కౌన్సిలర్ అపర్ణ శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ తన గెలుపు కోసం వార్డు సభ్యులు పాదయాత్ర చేయడం సంతోషకరమన్నారు. వార్డు సభ్యుల రుణం తీర్చుకోలేనిది అన్నారు.




# ఇటు విహారం.. అటు విజ్ఞానం

**(పటాన్ చెరు, సిరి న్యూస్):** విద్యా బోధన కంటే విదార్థులకు ప్రత్యక్ష అనుభవం ద్వారా మరింత ఎక్కువ నేర్పించే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం పీ ఏం శ్రీ పథకం అమలు చేస్తోంది.

**పీఎంశ్రీ పాఠశాలల వివరాలు**

**మెదక్ జిల్లా లో 31స్కూళ్ళు,**

**సిద్దిపేట 31 స్కూళ్ళు, సంగారెడ్డి జిల్లాలో 33 స్కూళ్లు**

**ఒక విద్యార్థికి రూ.500 కేంద్ర ప్రభుత్వం కేటాయించింది.**

వినడం కంటే.. ప్రత్యక్షంగా చూస్తే కలకాలం జ్ఞాపకాల దొంతరల్లో కదలాడుతూ ఉంటుంది. చూసిన వచ్చినా సులభంగా రాయగలరు. ఇదే అంశంపై పరీక్షలో ఉద్దేశంతో పీఎంశ్రీ (ప్రైమ్ మినిస్టర్ స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) పథకం పేరిట ఎంపిక చేసిన పాఠశాలల్లో విజ్ఞాన, విహారయాత్రలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తు న్నారు. ఇందుకు ప్రత్యేకంగా నిధులను ఆరు నుంచి పదో తర గతి విద్యార్థులకు ఒక్కొక్కరికి క్షేత్ర స్థాయి పర్యటనలు, దూరప్రాంతాల పర్యటనలకు రెండు నెలల కిందట రూ.500 చొప్పున విడుదల చేశారు. తాజాగా మరోసారి సంబంధిత నిధులు విడుదలయ్యాయి. మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి, జిల్లాల వారు హైదరాబాద్, వరంగల్, శ్రీరాం సాగర్, బాసర తదితర ప్రదేశా లకు తీసుకెళ్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో పర్యటించేందుకు సన్నద్ధమ య్యారు. ఉపాధ్యాయులు ప్రత్యేక వాహనాల్లో వారిని తీసుకెళ్తూ అక్కడి విశేషాలపై అవగాహన కల్పిస్తున్నారు.

**వివిధ రకాలుగా..**

ఉమ్మడి మెదక్, జిల్లాల్లో 95 పాఠశాలలు పీఎంశ్రీ పథకం కింద ఎంపిక చేశారు. నిధులను వీటిల్లో చదివే విద్యార్థు లకు వివిధ రూపాల్లో ప్రయోజనాలు చేకూర్చేలా కేంద్రం మంజూరు చేస్తోంది. కంప్యూటర్లు, డిజిటల్ బోర్డులు, ప్రయోగ పరికరాలు, గ్రంథాలయాలు వంటి సౌకర్యాలు సమకూరుతున్నాయి. ఇదే క్రమంలో విద్యార్థు లను విజ్ఞాన యాత్రకు తీసుకెళ్తున్నారు.

**పెద్ద శంకరం పేట నుంచి హైద్రాబాద్ తరలి వెళ్ళిన విద్యార్థినులు**

ఇదిలా ఉంటే నిన్న రెండో శని వారం సందర్భంగా పెద్ద శంకరం పేట బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు పీ ఏం శ్రీ నిధుల వినియోగంలో భాగంగా హైదరాబాద్ తరలి వెళ్లారు. అక్కడి చరిత్ర ను తెలిపే సాలార్ జంగ్ మ్యూజియం, బి ఆర్ అంబేద్కర్ విగ్రహం, తెలంగాణ సచివాలయం లాంటివి చూసి వచ్చారు. స్కూల్ హెడ్ మాస్టర్ ఇంచార్జి మండల విద్యాధికారి డీ వెంకటేశం, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు సిద్ది రాములు ఉపాధ్యాయులు రాధిక, అశ్వినీ, రాణి. భారతీ, నవనీత, లావణ్య, నాగ వేణి, తదితరులు పాల్గొన్నారు.

**ఇంట్రో..**

పీఎం శ్రీ పథకం అనేది ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా (PM SHRI) పథకం. ఇది భారత ప్రభుత్వం చేపట్టిన కేంద్ర ప్రాయోజిత విద్యా పథకం.

**పథకం లక్ష్యాలు**

దేశవ్యాప్తంగా 14,500 పాఠశాలలను ఆధునికీకరించి, నీతి ఆయోగ్ జాతీయ విద్యా విధాన (NEP 2020) అమలుకు మాదిరి పాఠశాలలుగా మార్చాలి. ఇవి విద్యార్థులకు సమగ్ర, సమతుల్య విద్యను అందించి, ఇతర పాఠశాలలకు మార్గదర్శకాలు గా పనిచేస్తాయి.

**నిధుల విభజన**

మొత్తం రూ.27,360 కోట్ల ప్రాజెక్టు వ్యయంలో కేంద్రం 60% (రూ.18,128 కోట్లు), రాష్ట్రాలు 40% సమకూర్చాలి. ప్రత్యేక ప్రాంతాల్లో (ఈశాన్య రాష్ట్రాలు, జమ్మూ కాశ్మీర్) కేంద్రం 90% వరకు అందిస్తుంది. 2022-23 నుంచి 2026-27 వరకు 5 సంవత్సరాల పథకం అమలు లో ఉంటుంది. ప్రధాన సదుపాయాలు ల్యాబ్‌లు, మోడరన్ క్లాస్ రూమ్‌లు, స్పోర్ట్స్ సౌకర్యాలు, ఆర్ట్ స్టూడియోలు.ఫౌండేషన్ (1-2 తరగతులు: ప్లేబేస్డ్ లెర్నింగ్), ప్రిపరేటరీ (3-5: లైట్ టెక్స్ట్ బుక్స్), మిడిల్ సెకండరీ లెవల్స్ సృజనాత్మక బోధన, ప్రోగ్రెస్ కార్డులు, బ్యాగ్ లెస్ డేస్, స్థానిక కళాకారులతో ఇంటర్న్‌షిప్‌లు.

**తెలుగు రాష్ట్రాల్లో అమలు**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో కొన్ని పాఠశాలలు



ఎంపికై, అప్‌గ్రేడ్ పనులు జరుగుతున్నాయి. తాజా నిధుల విడుదలలు 2025-26లో కొనసాగుతున్నాయి.





## దట్టమైన అటవీ ప్రాంతంలో

# శంభో శంకర దర్శనం



**గుమ్మడిదల, ఫిబ్రవరి 15 (సిరి న్యూస్) :** గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ పంచాయతీ అటవీ ప్రాంతంలో చుక్కగట్టు కొండపై వెలసిన శివలింగాన్ని మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో దర్శించుకున్నారు. దట్టమైన అటవీ ప్రాంతంలో ఉన్న ఈ క్షేత్రానికి భక్తులు అండోపతండాలుగా తరలివచ్చి శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుమారు ఐదేళ్ల క్రితం చుక్కగట్టు గుట్టపై పెద్ద పుట్ట సమీపంలో శివలింగం ప్రతిష్ఠించబడినట్లు స్థానికులు తెలిపారు. అప్పటి నుంచి ప్రతి మహాశివరాత్రికి భక్తులు భారీగా తరలివస్తున్నారు. గతంలో అడవిలోకి చేరడం కష్టసాధ్యంగా ఉండగా, ప్రస్తుతం దారిని సౌకర్యవంతంగా ఏర్పాటు చేయడంతో భక్తుల రాకపోకలు సులభతరమయ్యాయి. ఈ ప్రాంతంలోనే బొంతపల్లి శ్రీ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి ఆలయంకు సంబంధించిన విగ్రహం లభించిందని స్థానిక చరిత్ర చెబుతోంది.



**పారిశ్రామిక వాడలో మహాశివరాత్రి వేడుకలు**

మహాశివరాత్రి సందర్భంగా గుమ్మడిదల-బొంతపల్లి పారిశ్రామిక వాడలోని శివాలయాలు హరహర మహాదేవ, శంభో శంకర నినాదాలతో మారుమోగాయి. ఆలయాలను సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని శివయ్యను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఉపవాస దీక్షలను విరమించిన భక్తులు జాగారం, భజన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు.



# భక్తశ్రద్ధలతో ఉపవాస దీక్షలు







**తూప్రాన్ ఫిబ్రవరి 15 సిరి న్యూస్ :** తూప్రాన్ లోని ప్రాచీన నాటి పురాతన శివాలయాలలో అత్యంత భక్తిశ్రద్ధలతో అంగ రంగ వైభవంగా ఉపవాస దీక్షలను ప్రారంభించిన భక్తజనంమహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని శివాలయాలలో పోటెత్తిన భక్తజనం ఉపవాస దీక్షలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఉదయం నుండి సాయంత్రం వరకు శివనామ స్మరణలతో నిర్వహిస్తారని శివాలయాల వేద పండితులు ప్రధాన అర్చకులు తెలిపారు తూప్రాన్ మున్సిపల్ మండల పరిధిలోని దేవాలయాలలో ఆదివారం తెల్లవారు జాము నుండి ఉపవాస దీక్షలు ప్రారంభించిన భక్తజనం తూప్రాన్ పట్టణంలోని పురాతన ప్రాచీన కాలం నాటి శివాలయంలో కొలిసి ముక్కితే కోరికలు తీర్చే బోల శంకరుడిగా అర్ధనారీశ్వరుడిగా శంభో శంకర హర హర మహాదేవ అంటే చాలు భక్తులకు వరాలను అందిస్తున్న శివాలయంగా పేరుగాంచిన తూప్రాన్ శివాలయంలో ఉపవాస దీక్షలకు భక్తజన బృందాలు భజన మండలి బృందాలు జాగరణ కోసం ఏర్పాట్లు చేశారు వేద పండితులు వేదాలు పురాణాలలో చెబుతున్న విషయాలు శివపార్వతులకు ఎంత ఇష్టమైన ఈ రోజుగా చెప్పుకుంటారని మహాశివరాత్రి పర్వదినాన సూర్యోదయం కంటే ముందు నిద్రలేచి చల్లని గంగా నీటితో స్నానం ఆచరించి పచ్చి గంగ కూడా ముట్టకుండా సూర్య అస్తమయం వరకు దీక్షలు పూనుకుంటారని అత్యం భక్తిశ్రద్ధలతో అన్నం ఆహార పానీయాలు తీసుకోకుండా సాయంకాలం వరకు ఉపవాస దీక్షలో ఉంటారని సాయంత్రం కాలం సూర్య అస్తమయం తరువాత ఉపవాస భక్తులు స్నానం ఆచరించిన తర్వాత దేవాలయంలో ఉపవాస దీక్షలను బిల్వ పత్రి గోగి పువ్వు పండ్లు కొబ్బరికాయలతో ఖర్జూర పండ్లతో విరమించిన తర్వాత రాత్రి నుండి ఉదయం వరకు పండ్లు పాలతో శివనామస్మరణలు భక్తి పాటలు భజనలు చేస్తూ ఉదయం వరకు దేవాలయాలలో జాగారం నిర్వహిస్తారు మళ్ళీ ఉదయాన్నే స్నానం ఆచరించి పూజా కార్యక్రమాలు నిర్వహించి దేవస్థానాలలో భక్తులు పూజలు నిర్వహించి భోజన తాంబూలాలు స్వీకరించి ఉపవాస దీక్షను విరమిస్తారని వేద పండితులు పెద్దలు తెలిపారు అదేవిధంగా తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామంలో కొలువుదీరినటువంటి శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవస్థానం వారు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం అత్యంత భక్తి శ్రద్ధలతో సీతారామచంద్రుల వారి భవాని రామలింగేశ్వర స్వామి వారి నవగ్రహాల గణపతి పూజలు నిర్వహించి ఉపవాస దీక్షలు ప్రారంభించారు రాత్రి 12 గంటల సమయంలో పాలాభిషేకం బిల్వార్చన అభిషేకం చందనాభిషేకం గంగాభిషేకం విశిష్ట అభిషేకాలతో నిర్వహించి ఉపవాస దీక్షలు విరమించి భజన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని గుడి ప్రధాన పూజారి సలాక ఆత్రేయ చర్మ తెలిపారు

# రామాయంపేటలో మహాశివరాత్రి వేడుకలు

- శివాలయాల్లో భక్తుల సందడి
- సాయంత్రం ఉపవాసాల దీక్ష విరమణ






**రామాయంపేట, ఫిబ్రవరి 15( సిరి న్యూస్):** రామాయంపేట పట్టణంలో మహాశివరాత్రి పర్వదినాన్ని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మహాశివరాత్రి పురస్కరించుకుని భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించారు. తెల్లవారు జాము నుంచే పట్టణంలోని శివాలయాల వద్ద భక్తులు భారీగా తరలివచ్చి శివయ్య దర్శనం కోసం క్యూలైన్లలో నిలబడ్డారు. ఆలయ ప్రాంగణాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా ఆలయాల్లో రుద్రాభిషేకాలు, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు, భజనలు, జాగరణ కార్యక్రమాలు భక్తులను ఆధ్యాత్మిక వాతావరణంలో ముంచెత్తాయి. ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులు రోజు పొడవునా శివ నామస్మరణలో పాల్గొన్నారు. సాయంత్రం దర్శనానంతరం భక్తులు ఉపవాస దీక్షలు విరమించి ప్రసాదాలు స్వీకరించారు. పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర దేవాలయం (సీతయ్య గుడి,) నగేశ్వర స్వామి దేవాలయం, శాంతమ్మ గుడి, అయ్యప్ప స్వామి దేవాలయం సహా పరిసర గ్రామాల శివాలయాలు విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించబడ్డాయి. ప్రత్యేక లైటింగ్, పుష్పాలంకరణలు భక్తులను ఆకట్టుకున్నాయి. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. మొత్తం మీద రామాయంపేటలో మహాశివరాత్రి వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రశాంతంగా, ఘనంగా నిర్వహించబడ్డాయి.

# దర్శనానికి బారులు తీరిన భక్తులు



**నర్సాపూర్ ఫిబ్రవరి 15 (సిరి న్యూస్) :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి ఎక్కడ చూసినా శివ నామం స్వరంతో మారు మ్రోగు తున్నాయి మహాశివరాత్రి రోజున భక్తులు ఉపవాస దీక్షలు ఉంటూ మహా శివుని పూజిస్తారు నర్సాపూర్ పట్టణంలో శివాలయం లో భక్తులు శివుడిని దర్శించుటకు బారులు తీరారు ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తులతో ఆలయం కిటకిటలాడింది

## శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున
# ఆలయంలో భక్తుల సందడి



**వెల్దుర్తి,ఫిబ్రవరి 15,( సిరి న్యూస్ ):** వెల్దుర్తి మండలం బస్వాపూర్ గ్రామంలోని శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు పాల్గొని స్వయంభుగా వెలిసిన పుట్టు శివలింగానికి అభిషేకాలు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడుతూ ఆధ్యాత్మిక వైభవాన్ని సంతరించుకుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం పుణ్యక్షేత్ర వాతావరణాన్ని సంతరించుకుంది. అలాగే ఆలయ ప్రాంగణంలో కుక్కునూరు గ్రామానికి చెందిన ఆగం రవీందర్ గౌడ్ శీతల పానీయాలు, ఉపవాస దీక్షలో ఉన్నవారికి పండ్లు తాగునీటి సదుపాయాలను కల్పించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో క్యూలైన్లు ఏర్పాటు చేసి భక్తులకు దర్శనం కల్పించేలా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అలాగే భక్తులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ యువకుడు మృతి



**నర్సాపూర్ ఫిబ్రవరి 15 (సిరి న్యూస్) :** ప్రేమ విఫలం అయిందని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన నర్సాపూర్ పట్టణంలో జరిగింది పోలీసుల వివరాల ప్రకారం నర్సాపూర్ కు చెందిన నవీన్ కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నారు పట్టణానికి చెందిన ఓ యువతిని ప్రేమించాడు ఆమె తన ప్రేమను తిరస్కరించడంతో తీవ్ర మనస్తాపం చెంది గత నెల 18 వ తేదీన క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు అది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు రెండు రోజులు చికిత్స అనంతరం డాక్టర్ల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్ లో గాంధీ ఆసుపత్రికి తీసుకెళ్లాలరు చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందారు అని మృతుని సోదరుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.